


## సంక్రాంతి కానుకగా థగ్ లైఫ్

మణిరత్నం, కమల్ హాసన్ కాంబినేషన్ లో తెరకెక్కబోతున్న థగ్ లైఫ్ మూవీ సంక్రాంతి కానుకగా విడుదల కాబోతున్నట్టు తెలుస్తోంది. ఈ మూవీ మీద భారీ అంచనాలు ఉన్నాయి. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. పాపులర్ మాలీవుడ్ యాక్టర్ జోజు జార్జ్, గౌతమ్ కార్తీక్, దుల్కర్ సల్మాన్, జయం రవి, శింబు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 పొంగళ్ కానుకగా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఇదే సీజన్‌లో మరో స్టార్ హీరో అజిత్ కుమార్ విదాముయార్చి కూడా సందడి చేయనుందని వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఒకవేళ ఇదే నిజమైతే బాక్సాఫీస్ వద్ద తుంగవనం, వేదాళం సినిమాలు వచ్చిన తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ అజిత్, కమల్ హాసన్ మధ్య బాక్సాఫీస్ ఫైట్ రిపీట్ కానుంది. మరి విడుదల తేదీలపై అధికారిక ప్రకటన వస్తే కానీ ఈ పోరుపై స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. థగ్ లైఫ్ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. కమల్ హాసన్‌ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్‌ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న విదాముయార్చి చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు.

## స్టార్ డైరెక్టర్ మళ్లీ మెగాఫోన్ పట్టాడు

మనసంతా నువ్వే మూవీతో సూపర్ సక్సెస్ సాధించిన డైరెక్టర్ వీఎన్ ఆదిత్య. ప్రేమ కథా చిత్రాలతో తన దైన గుర్తింపు పొందాడు. అయితే ఆట, బాస్, నేనున్నాను వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ.. ఇటీవల వీఎన్ ఆదిత్య పేరు పెద్దగా వినిపించడం లేదు. చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్నారు. లాంగ్ గ్యాప్ తర్వాత ఈ దర్శకుడు మరో కొత్త చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాను ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏయు & ఐ సమర్పణ లో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ రోజు కేథరీన్ ట్రెసా పుట్టినరోజు సందర్భంగా ఆమెకు బర్త్ డే విశెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో కేథరీన్ ట్రెసా అందంగా కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలతో స్ట్రాంగ్ కంటెంట్ తో ఈ సినిమాను దర్శకుడు వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్నారు.



## గాంధారిగా తాప్సీ పన్ను

తాప్సీ పన్ను గాంధారిగా కనిపించనున్నది. రీసెంట్‌గా ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది తాప్సీ పన్ను. నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ హసీన్ దిల్ రుబకు సీక్వెల్‌గా వచ్చిన ఈ మూవీ ఫస్ట్ పార్టు ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ భామ తాజాగా మరో నెట్‌ఫ్లిక్స్ ప్రాజెక్ట్ అప్‌డేట్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. రైటర్ కనిక ధిల్లాన్‌తో కలిసి సినిమా చేస్తుండగా.. ఈ ప్రాజెక్టుకు గాంధారి టైటిల్‌ను ఫైనల్ చేశారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రాన్ని అనౌన్స్‌మెంట్ టీజర్‌తో ప్రకటించారు మేకర్స్. దేవాశిష్ మఖిజా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హోంబ్యానర్ కత్తా పిక్చర్ పై కనికా ధిల్లాన్ నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలపై త్వరలోనే క్లారిటీ రానుంది.





## దేవర ట్రైలర్ ఎలా ఉందంటే..!

తాజాగా దేవర మూవీ ట్రైలర్ విడుదలైంది. ఈ ట్రైలర్ మీద నెటిజన్ల నుంచి రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ భారీ బడ్జెట్ మూవీ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. నందమూరి కల్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ప్రమోషన్స్‌లో భాగంగా మంగళవారం మేకర్స్ 'దేవర' మూవీ థియేట్రికల్ ట్రైలర్‌ను ముంబైలో జరిగిన కార్యక్రమంలో నిర్మాత కరణ్ జోహార్, అనిల్ తడా సహా పలువురు ప్రముఖుల సమక్షంలో ఘనంగా విడుదల చేశారు. 2 నిమిషాల 35 సెకన్లు ఉన్న ఈ ట్రైలర్ మాస్ ఎలిమెంట్స్ ప్యాక్‌డ్‌గా ఉంది. ఎన్టీఆర్ అభిమానులు, అలాగే యాక్షన్ మూవీ లవర్స్ కోరుకునే అంశాలతో నిండి ఉంది. ప్రకాష్ రాజ్ గంభీరమైన వాయిస్ ఓవర్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. తీరప్రాంతంలో ఎలాంటి భయాలు లేని ప్రజలు నివసిస్తుంటారు. అక్కడ ఉండే భైరా (సైఫ్ అలీఖాన్) ఓ క్రూరమైన గ్యాంగ్‌తో ఆకృత్యాలకు పాల్పడుతుంటాడు. ఆ ముఠా అక్కడకొచ్చే ఓడలను దోచుకోవటమే కాకుండా, కోస్ట్ గార్డులను కూడా చంపేస్తూ రక్తపాతాన్ని సృష్టిస్తుంటారు. ఇలాంటి కొంత మంది కరుడుగట్టిన గ్రామస్థులకు భయాన్ని పరిచయం చేస్తాడు 'దేవర' (ఎన్టీఆర్). ఆ గ్రామాన్ని పెను ప్రమాదం నుంచి రక్షించే పవర్‌ఫుల్ పాత్రలో ఎన్టీఆర్ పాత్రను పరిచయం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999